www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 31 జనవరి 2023
5
వైఎస్ఆర్

'ఎల్ఐసి పెట్టుబడులపై ఆందోళన వద్దు'

కడప అర్బన్ : అదానీ సంస్థల షేర్లలో ఎల్ఐసి పెట్టుబడులకు సంబంధించి ఆందోళన అక్కర్లేదని కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.గిరిధర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలలో, ఈక్విటీ, డెట్ కింద ఎల్ఐసి మొత్తం హోల్డింగ్ 2022, డిసెంబర్ 31 నాటికి రూ.35,917.31 కోట్లు అని తెలిపారు. అదానీ గ్రూపు అన్నికంపెనీల కింద అనేక సంవత్సరాలుగా ఎల్ఐసి కొనుగోలు చేసిన ఈక్విటీ మొత్తం కొనుగోలు విలువ రూ.30,127 కోట్లు అని పేర్కొన్నారు. అదానీ డెట్ సెక్యూరిటీలలో, ఎల్ఐసి కలిగి ఉన్న అన్ని సెక్యూరిటీల క్రెడిట్-రేటింగ్-ఎఎ కంటే ఎక్కువని, అంటే చాలా భద్రమైన పెట్టుబడులని తెలిపారు. ఎల్ఐసి పెట్టుబడులన్నీ జీవిత బీమా కంపెనీలకు వర్తించే విధంగా ఐఆర్‌డిఐ పెట్టుబడి నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్ఐసి తన పాలసీదారుల వాటాదారుల ఆర్థిక భద్రత కోసం జాగ్రత్తగానుచ బాధ్యతగాను వివరిస్తుందన్న విషయాన్ని ప్రజలు, ఇన్వెస్టర్లు, పాలసిదారులు గుర్తించాలని తెలిపారు.

బిల్లులపై గళం!

జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సచివాలయ, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణాల పనులకు ఎస్ఎస్ఆర్ రేట్లను పెంచాలనే డిమాండ్ పెల్లుబికింది. సోమవారం జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం ముగియడాన్ని పరిశీలిస్తే చర్చించిన తీరు అర్థమవుతోంది. ఉమ్మడి జిల్లా పరిధిలోని 10 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల్లో బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ మినహా మిగిలిన ప్రజాప్రతినిధులు గైర్హాజరు కావడంతో జిల్లా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల ప్రస్తావన మొక్కుబడిగానే సాగిందని చెప్పవచ్చు.

- పశునష్టపరిహారంపై నిలదీత
- సర్వరాయసాగర్ లీకేజీ పరిహారం చెల్లించండి
- పత్తి పరిహారం చెల్లింపులకు డిమాండ్
- ఆర్అండ్‌బి రోడ్ల మరమ్మతులపై నిరసన
- త్వరలో పెండింగ్ బిల్లుల చెల్లింపులు : జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి
- ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే హాజరు

మాట్లాడుతున్న జడ్‌పి చైర్మన్ ఆకేపాటి

హాజరైన ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిల్లా వ్యవసాయాధికాత ప్రాంతం. ఇటువంటి వ్యవసాయ రంగ స్థితి గతులపై ప్రధానంగా చర్చించాల్సి ఉంది. రబీ సాగుకు విత్తనాలు, ఎరు వులు, పురుగు మందులు లభ్యత, సరఫరా వంటి అంశాలపై ఆశించిన స్థాయిలో చర్చ సాగకపోవడం గమనార్హం. ఖాజీపేట, చక్రాయపేట, వీఎన్‌పల్లి, వేంపల్లి జడ్‌పిటిసిలు మినహా మిగిలిన మండలాల్లో ఉల్లి, మామిడి, పత్తి, శనగ, మినుములు, పసుపు వంటి పంటలకు వాటిల్లిన నష్టాలను గురించి ఏకరువు పెట్టారు. జిల్లాలోని ఇటీవల కురిసిన భారీ వర్షానికి ఉల్లి, పత్తి వంటి పంటలకు నష్టం వాటిల్లిందని, ఎనూ ్యమరేషన్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని కోరడం మినహా మిగిలిన అంశాలను విస్మరించడం గమనార్హం. జిల్లాలో పశువులకు గాలికుంటు వ్యాధి దగ్గర నుంచి ఎటువంటి టీకాలు, మందులు లేవని, చెన్నూరు, పెండ్లిమర్రి, చక్రాయపేట జడ్పీటీసిలు తమ మండలాల్లో 20 నుంచి 63 వరకు గొర్రెలు మృతి చెందడంపై ఆందోళన వ్యక్తం చేశారు. గొర్రెల కాపరులు లక్షలాది రూపాయలు నష్టపోయారని, వారికి తక్షణమే నష్ట పరిహారం అందేలా చూడాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పశుసంవర్ధకశాఖ సంచాలకులు స్పందించి రెండేళు ్లగా పశు నష్టపరిహారానికి సంబంధించిన వ్యవహారం పెండింగ్‌లో ఉందని, ఇటీవల పరిష్కార మైందని, త్వరలోనే పరిహారం చెల్లింపులు చేస్తామని వివరించారు. జిల్లాలోని చక్రాయపేట, రాయచోటి, ఖాజీపేట మండల ప్రాంతాల్లో ఆర్అండ్‌బి రహదారులు అధ్వానంగా మారాయని, పలు రోడ్లలో కంకను పరిచి వదిలే యడంతో వాహనాల్లో వెళ్లడానికి ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ ఆకేపాటి స్పందించి జిల్లాలోని సిపిడబ్ల్యు స్కీముల టెండర్లలో లెస్ పాడిన గుత్తేదారులకు కాంట్రా క్టులను అప్పగిస్తామని తీర్మానం చేశారు. ఖాజీపేట బైపాస్ రోడ్డు అధ్వానంగా గత సమావేశంలో సభ దృష్టికి తెచ్చినప్పటికీ ఆర్ అండ్‌బి ఎస్ఇ నిద్రావస్థలోనే ఉండడంపై ఆందోళనవ్యక్తం చేశారు. రాయచోటి-వేంపల్లి జాతీయ రహదారి నిర్మాణ పనులు పూర్తిగా మందగి ంచాయని వేంపల్లి జడ్‌పిటిసి రవికు మార్‌రెడ్డి ఫిర్యాదు చేశారు. చక్రా యపేట జడ్‌పిటిసి శివ ప్రసాద్‌రెడ్డి తమ మండల ప్రాంతం మీదుగా ఓవర్ లోడ్‌తో భారీ టిప్పర్లతో ఇసుకను తరలించడంపై ఆందోళన వ్యక్తం చేశారు. తమ రోడ్ల దెబ్బతిం టున్నాయని చెప్పారు. దీనిపై కలెక్టర్లు విజయ రామరాజు, గిరీశ స్పందించి ఓవర్‌లోడ్ నియంత్ర ణకు చర్యలు తీసుకుంటామని హామీ నిచ్చారు. లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాల యాన్ని వేంపల్లిలో ఏర్పాటు చేస్తే ఉభయ తారకంగా ఉంటుందని డిమాండ్ చేశారు. ఆర్అండ్‌బి ఎస్ఇ స్పందించి పలుచోట్ల కల్వర్టుల నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని సచివాలయ, ఆర్‌బికె, విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులకు ఎస్ఎస్ఆర్ రేట్లను పెంచాలని డిమాండ్ చేశారు. గత సమావేశంలోనూ సభ దృష్టికి తీసుకొచ్చామని, ఇద్దరు మంత్రులు శిలాఫలకాల సాక్షిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే న్యాయం జరుగుతుందని వీఎన్ పల్లి జడ్పీటీసి రఘు నాథరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతోపాటు మండల కేంద్రాల్లో గ్రావె ల్‌రోడ్లు కూడా వేయలేక పోతున్నామని, గ్రామాల్లో తిరగడానికి భయ పడాల్సి వస్తోందని తెలిపారు. దీనికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, డిప్యూటీ సిఎం ఆదిమూలం సురేష్, అంజాద్ బాషా స్పందించి గత టిడిపి సర్కారు నీరు-చెట్టు, క్యాస్‌కేడ్ల పేరుతో రూ.2,200 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లి పోయిందని, అందులో దొర్లిన పొరపాట్లపై విచారణ చేసి బిల్లుల చెల్లిం పులు చేస్తున్నందు వల్ల ఆలస్యమైందని వివరి ంచారు. దీనిపై వీఎన్‌పల్లి జడ్పీటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎప్పుడో నాలుగేళ్ల కిందట జరిగిన పనులకు లింకు పెట్టడం సరికాదని, తమ ప్రాం తాల్లో తిరగడానికి ఇబ్బం దులు పడుతున్నామని తీవ్ర స్వరంతో అడ్డు కోవడం గమనార్హం. దీనికి ఆయన స్పందించి ఎస్ఎస్ఆర్ రేట్ల పెంపు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని, దీంతోపాటు సత్వరమే పెండింగ్ బిల్లుల చెల్లిం పులు చేస్తా మని హామీనిచ్చారు. ఏదేమైనప్పటికీ జిల్లా సమీక్షా సమావేశం, జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాలను ఒకేరోజు వరుసగా నిర్వహించడం విస్మ యాన్ని కలిగించింది. వరుస సమావేశాలను ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత మంచిదనే ధోరణి కనిపించడం విస్మయాన్ని కలిగించిందనడంలో సందేహం లేదు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

మాట్లాడుతున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్

- జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి - కడప

అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివి అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో విసి హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఒకవైపు సంక్షేమ పథకాలను సంతృప్త స్థాయిలో ప్రజలకు అందిస్తూనే ఈ మూడేళ్ళలో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తున్నామని చెప్పారు. భవిష్యత్‌లోనూ ముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేద్దామన్నారు. ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందాలన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ మూడేళ్లుగా జిల్లాలో ప్రస్తుతం సాధారణ వర్షపాతం 632.7 మిల్లీ మీటర్లు నమోదైందని చెప్పారు. పై ప్రాంతాల్లో.. కురిసిన వర్షాలకు.. రిజర్వాయర్లు పూర్తి స్థాయి నీటి మట్టాన్ని కలిగి ఉన్నాయని చెప్పారు. అన్ని రిజర్వాయర్లు 69.691 టిఎంసిల నీరు నిల్వ ఉందన్నారు. కాగా సాగు, తాగు నీటి అవసరాలకు జిల్లాలో ఎలాంటి కొరత లేదనీ తెలియజేసారు. అనంతరం శాఖల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతిని కలెక్టర్ పవర్ పాయింట్ ద్వారా మంత్రులకు వివరించారు. జిల్లాలోని మొత్తం 645 గ్రామ, వార్డు సచివాలయాలు గాను 278 సచివాలయాల పరిధిలో ఆసరమైన అత్యంత ప్రాధాన్యమైన పనుల నిర్వహణకు గాను ఒక్కో గ్రామానికి రూ.20.00 లక్షలను కేటాయించామని చెప్పారు. పంచాయతీ రాజ్, పురపాలక పట్టణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో మంజూరు చేసిన మొత్తం 1,217 పనులకు గాను మంజూరు చేయగా 122 పనులు పూర్తయ్యాయని చెప్పారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 3,99,968 ఎకరాల సాధారణ సాగుబడికి గాను 2,54,572 ఎకరాల్లో పంటల సాగైందని చెప్పారు. ఏపి మార్క్ ఫెడ్ ద్వారా జిల్లాలోని 432 ఆర్బికేలలో రబీ సీజన్ లో 12646.851 మెట్రిక్ టన్నుల నాణ్యమైన ఎరువులను అందుబాటులో ఉంచామని చెప్పారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ద్వారా పశువులు, కోళ్ళు, గొర్రెలు తదితర జీవాలకు లక్ష్యానికి మించి 111.64 శాతం వైద్యపరీక్షలు, వైద్యం అందించామని పేర్కొన్నారు.నాడు-నేడు' ద్వారా జిల్లాలో రెండవ దశలో 2,047 పాఠశాలల్లో 10 రకాల మెరుగైన వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. ఇప్పటివరకు 48 చెరువుల్లో పనులు పూర్తయ్యాయన్నారు. గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలకు సంబంధించి సంబందిత శాఖల అధికారులు యాక్షన్ టేకెన్ రిపోర్టును సభాముఖంగా తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యేలు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎస్.రఘురామిరెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, జేసీ సాయికాంత్ వర్మ, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా డిఆర్వో గంగాధర గౌడ్, ఎస్పి అన్బురాజన్, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విద్యాశాఖ అధికారుల తీరుమారాలి

- పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు

ప్రజాశక్తి -కడప అర్బన్

మాట్లాడుతున్న ఎంఎల్‌సి అభ్యర్థి పోతుల నాగరాజు

ఉపాధ్యాయులను భయాందోళనకు గురి చేసి, తీవ్ర ఒత్తిడికి లోనయ్యే విధంగా కార్య క్రమాలు చేపడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ వ్యవహార తీరు మార్చుకోవాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగ రాజు హెచ్చరించారు. సోమవారం ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. 17 అంశాలపై తనిఖీలు నిర్వహిస్తామని చెబుతున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్థుల్లో నాణ్యమైన విద్యను పెం పొందించే ఏ ఒక్క అంశాన్ని చేర్చకుండా బోధ నేతర కార్యక్రమాలకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ విద్యను పేద విద్యార్థులకు దూరం చేయాలన్న కుట్రపూరితంలో భాగంగానే ఇలాంటి వైఖరి అవలం భిస్తున్నారని తెలిపారు. రాయలసీమ ప్రాంతీయ ప్రాథమిక విద్యా సంచా లకులు ప్రతాపరెడ్డి వైసిపి ఏజెంట్‌గా మారి విద్యా సంబ ంధిత విష యాలపై దృష్టి పెట్టకుండా త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలే పరమావధిగా సమావేశాలు నిర్వహిస్తూ అధికార పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం బహిరంగంగా సమావేశాలు నిర్వహించడం దారుణ మని పేర్కొ న్నారు. ప్రభుత్వంపై అంతా ప్రేమ ఉంటే పదవులకు రాజీనామా చేసి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనాలని హితవు పలికారు. చిన్న చిన్న కారణాలకే ఉపాధ్యాయులకు షోకాజ్ మెమోలు ఇస్తామంటూ బెదిరిం పులకు గురి చేయడం తగదన్నారు. జగన్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకూ ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, ఉన్న టీచర్ పోస్టులను కూడా రద్దు చేసే విధంగా పాఠశాలల విలీనం చేయడం నిరుద్యోగుల పాలిట శరాఘతంగా మారిం దని చెప్పారు. జగన్ మోహన్‌రెడ్డి తాను ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రశ్నిస్తూనే ఉంటామని, పోరాడుతూనే ఉంటామని హెచ్చరించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓబులేసు పాల్గొన్నారు. **పిడిఎఫ్‌అభ్యర్థుల్నిగెలిపించాలి** **ప్రొద్దుటూరు:** రాజ్యాంగ పరిరక్షణకు ప్రజాస్వామ్య మనుగడకు పిడిఎఫ్ (ప్రొగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్) అభ్యర్థుల్ని గెలిపించి శాసనమండలికి పంపాలని పశ్చిమరాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గ పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం సీనియర్ జెవివి నాయకులు నరసింహారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల హక్కులను కాలరాస్తు ఉపాధ్యాయుల గౌరవానికి భంగం కలిగించే రీతిలో వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థను విచ్చిన్నం చేస్తున్నారన్నారు. మార్చిలో శాసనమండలికి జరిగే ఎన్నికల్లో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గానికి పిడిఎఫ్ ఎంఎల్‌సి అభ్యర్థిగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. సమావే:లో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివనారాయణ, డేవిడ్, విజయకుమార్, సాల్మన్ పాల్గొన్నారు.

అందుబాటులో యూరియా

వల్లూరు : రబీ సీజన్‌లో వరి, ఇతర ఆరుతడి పంటలు సాగుచేసిన రైతులకు యూరియా, ఎరువులు అందుబాటులో ఉంచామని మండల వ్యవసాయ అధికారిని సాయి జ్యోతి తెలిపారు. సోమవారం వల్లూరు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలతోపాటు ప్రయివేట్ దుకాణాల్లో ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అవసరమైన వారు కూపన్లు తీసుకుని తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఎరువుల దుకా ణాల్లో అందుబాటులో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. ధరలు, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో, దుకాణాల యజమానులు పాల్గొన్నారు.

ఎపి దంత వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ షేక్.నజీముద్దీన్

కడప అర్బన్ : నగరంలో క్రిస్టియన్ లైన్ సంఘం డెంటల్ హాస్పిటల్ ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ షేక్. నజీముద్దీన్ ఎపి దంత వైద్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఇటీవల కర్నూలులో నిర్వహించిన హోటల్ సూరజ్‌గ్రాండ్‌లో ఆయన్ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సోమవారం ప్రజాశక్తితో మాట్లాడుతూ డాక్టర్ షేక్. నజీముద్దీన్ మాట్లాడుతూ తన మీద నమ్మకవంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న దంత వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ నాయకులకు సమయమిచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

ప్రభుత్వాన్ని గద్దె దించాలి

పోరుమామిళ్ల : రాష్ట్రానికి పట్టిన ఖర్మ వదిలించుకోవాలంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించాలని టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీ సర్కిల్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శెట్టి గారి వీధిలో ఇదేమి ఖర్మమన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రస్తుతం పరిపాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వ వైఫల్యాలను అవినీతిని ప్రజలకు తెలియ పరుస్తూ ముందుకు సాగారు. కార్యక్రమంలో శ్రీశైలం బోర్డు మాజీ మెంబర్ సీతా వెంకటసుబ్బయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృత్తి వ్యాపారుల ఆర్థిక వృద్ధే 'చేదోడు' లక్ష్యం

ప్రజాశక్తి-కడప అర్బన్

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న డిఆర్ఒ గంగాధర్ గౌడ్

దుకాణాలున్న రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ వృత్తి వ్యాపారుల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం 'జగనన్న చేదోడు' పథకాన్ని అమలు చేస్తోం దని డిఆర్ఒ గంగాధర గౌడ్ పేర్కొ న్నారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ బహిరంగ సభ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడవ విడత 'జగనన్న చేదోడు' లబ్ది మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి. రూ.10 వేల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారు. ముఖ్య మంత్రి విసి ముగిసిన అనంతరం స్థానిక విసి హాలుల 'జగనన్న చేదోడు' పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా దుకాణాలున్న 16,577ల మంది నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలకు రెండవ విడతగా మంజూరయిన రూ.16,57,70,000 మెగా చెక్కును గౌరవ అతిధులతో కలిసి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్, బీసీ కార్పొరేషన్ ఈడి లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర గౌడ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి చివరి వ్యక్తికి కూడా 'జగనన్న చేదోడు' పథకం ద్వారా లబ్ది చేకూరలన్నదే ముఖ్య మంత్రి ఉద్దేశమన్నారు. షాపులుండి చిన్నపాటి, వృత్తిపరమైన వ్యాపారాలు చేసుకునే బలహీన వర్గాలైన నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలు కోవిడ్ లాక్ డౌన్ సమయంలో ఆర్థికంగా నలిగిపోయిన పరిస్థితులు గమనించామన్నారు. కార్యక్ర మంలో బిసి కార్పొరేషన్, బిసి సంక్షేమ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బందితో పాటు లబ్దిదారులయిన నాయీ బ్రాహ్మణులు, రజకులు, టైలర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతి

ప్రజాశక్తి - కడప

కాంగ్రెస్ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కడపలో గాంధీ వర్ధంతిని శ్రేణులు నిర్వహించారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ముఖ్యఅతిథిగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని ఫణంగా పెట్టారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు వెంకటరమణారెడ్డి, నజీర్ అహ్మద్, బండి జకరయ్య, అలీ ఖాన్, తిరుమలేష్, అరిపుల్ల, నాగరాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్యామలాదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సూర్యుడు, గౌస్ మోదిన్, లోకేశ్వరి పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్:** జాతిపిత, మహాత్మా గాంధీ 75 వ వర్ధంతి సందర్భంగా పట్టణంలో మహాత్మా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి అన్వర్ ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బుడిగి శ్రీను, సోహెల్ పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం

అధికారికి జొన్న కంకిని ఇస్తున్న మహిళా రైతు

అట్లూరు :చిరుధాన్యాలతోనే ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం లభిస్తుందని వ్యవసాయ సహాయ సంచాలకులు మర్రి పాటి నాగరాజ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుంభగిరి గ్రామంలో చిరుధాన్యాల సాగు, విని యోగంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుధాన్యాలైన సజ్జ, రాగి, జొన్న, అరిక, కొర్ర, ఊదలు, వరిగ, సామ, అండుకొర్రలు వాతావరణ స్థితి గతులకు అనుకూలమైన పంటలని తెలిపారు. నీరు, ఎరువుల తక్కువ వాడకంతో అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రైతులు అందరూ చిరుధాన్యాల పంటలపై దృష్టి సాధించాలన్నారు. చిరుధాన్యాల వినియోగం వల్ల రక్తపోటు, చక్కెరవ్యాధి, మలబద్ధకం, కేన్సర్ నివారణకు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జి.రామకృష్ణయ్య, తహశీల్దార్ శ్రీవాణి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుజాతమ్మ, సర్పంచి గంగమ్మ, ఆదర్శ రైతు వి రామ్మూర్తిరెడ్డి, రైతు భరోసా కేంద్ర వ్యవసాయ సహాయకులు దేవగుడి సందీప్ కుమార్, రామమోహన్ రెడ్డి, వెంకట సుధ, గ్రామ సమాఖ్య సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

బద్వేల్ : మండల యుటిఎఫ్ నూతన కమిటీని సోమవారం న్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా పి.మస్తాన్ రెడ్డి, అధ్యక్షులుగా టి.శివ ప్రసాద్, సహాధ్యక్షులుగా ఎం.నరేష్ పి.మంజుల, ప్రధాన కార్యదర్శిగా ఎస్.మహమ్మద్ గౌస్ ట్రెజరర్‌గా ఎ.గుర్రయ్య, కార్యదర్శులుగా ఎస్.వీరారెడ్డి, ఎం.గుర్రయ్య, ఆర్.రాజా, ఎన్ శ్రీధర్ రెడ్డి, ఎల్.వెంకటరెడ్డి, ఎన్.శశికళ, వి.అరుణకుమారి, ఆర్.నాగ పార్వతి, ఎన్.దస్తగిరి, ఎం సుకన్య జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మాదన విజయకుమార్, డి.గురు ప్రసాద్, ఎస్.శశిధర్‌కుమార్, టి.శివప్రసాద్ ఎస్.మహమ్మద్ గౌస్, పి.చక్రపాణి, ఎస్.చెన్నయ్య, కె.గంగయ్య, బి.థామస్, వి.విజయ్ కుమార్ రెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులుగా ఎన్.సురేష్ రవికుమార్, టి.వి.సుబ్బారావు, సిపిఎస్ కన్వీనర్ యన్.పవన్ కుమార్‌ఎన్నికయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్ వ్యవహరించారు.

యువగళం దూసుకుపోతుంది

ప్రజాశక్తి -కడప అర్బన్

సమావేశంలో మాట్లాడుతున్న మన్నూరు అక్బర్

నారాలోకేష్ చేపట్టిన యువగళం ప్రజా గళంగా దూసుకెళ్తోందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు. సోమవారం హరి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరు ద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, రైతులు, ఈ ప్రభుత్వంతో దగా పడ్డ బాధి తులని, లోకేష్ బాబు నాయకత్వాన్ని స్వాగత్తిస్తూ బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. లోకేష్‌కు వస్తున్న ప్రజాధరణను చూసి మంత్రులు, మాజీ మంత్రులు, బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యం మంత్రి మెప్పు కోసం దిగజారి మాట్లాడుతున్నరన్నారు. గతంలో అసభ్యకరంగా మాట్లాడిన ప్రభుత్వం ప్రతినిధులకు యువగళం పాదయాత్రలో జవాబు దొరుకుతుందని వేచి ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు అమీర్, నగర ఉపాధ్యక్షులు సుబ్బయ్య, దస్తగిరి పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా విజయ్ సుశీల్ కుమార్

ప్రజాశక్తి - కడప

ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జిల్లాకు చెందిన నందిమండలం విజయ సుశీల్ కుమార్ 1519 ఓట్లతో గెలిచారు. ఈ సందర్భంగా నందిమండలం ఆయన మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికలలో తమ నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. సహరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

చేతిరాత పోటీలలో 'శ్రీ వెంకటేశ్వర' విద్యార్థుల ప్రతిభ

బహుమతులు పొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పోరుమామిళ్ల : నేషనల్ హ్యాండ్ రైటింగ్ డే, సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా అక్షర హ్యాండ్ రైటింగ్ అకాడమి డైరెక్టర్ మల్లేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చేతిరాత పోటీలలో మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి జిల్లాలోనే అత్యధిక బహుమతులు సాధించారని స్కూల్ కరస్పాండెంట్ కె.పాండురంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎనిమిదో తరగతి చదువుతున్న సాయి ధనుష్ జిల్లా ప్రథమ బహుమతిని, ఆరవ తరగతి చదువుతున్న సుభహాన్ ద్వితీయ బహుమతిని, రెండవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీదేవి తృతీయ బహుమతులను సాధించారన్నారు. బహుమతులను ఎస్ఎస్‌ఎ పిఒ అంబవరం ప్రభాకర్‌రెడ్డి ఎస్ఎస్ఎ జిల్లా కో-ఆర్డినేటర్ దశథరామిరెడ్డి చేతిరాత నిపుణుడు మల్లేశ్వరరెడ్డి విద్యార్థులకు ప్రదానం చేశారన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ధర్మారెడ్డి, ప్రసాద్ , ఉపాధ్యాయ బృందం బహుమతులు పొందిన విద్యార్థులను అభినందించారు.

హజ్‌హౌస్‌ను పునఃప్రారంభించాలని వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

వినతి పత్రం అందజేస్తున్న కమిటీ నాయకులు

చెన్నూరు మండలంలో ఖిలా మసీదు వక్స్ భూమిలో సుమారు రూ.30 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన హజ్‌భవన్ ను పునః ప్రారం భించాలని కడప హజ్ హౌస్ యాక్షన్ కమిటీ సభ్యులు, డిప్యూటీ సీఎం అంజాద్ బాషకు సోమవారం వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019 సంవత్సరంలో లాంఛనంగా ప్రారంభించినా ఇప్పటి వరకూ కనీసం సంరక్షణ లేని దుస్థితిలో ఉందన్నారు. హజ్ హౌస్ సంరక్షణ విఫలం అయినందున హజ్ భవనం చుట్టూ పక్కల తుంగలు , పిచ్చి మొక్కలు పెరగడం చాలా బాధాకరమని పేర్కొన్నారు. భవనం చుట్టూ పూర్తి స్థాయిలో ప్రహరీ, మెయిన్ గేటు లేనం దున అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పేర్కొన్నారు. యుద్ధ ప్రాతిపదికన హజ్ హౌస్ ను ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సలావుద్దీన్, డాక్టర్ గౌసేపీర్, కో- కన్వీనర్ తన్వీర్ అహ్మద్, షబ్బీర్, ముఫ్తిఖాజి ఇషాక్, కరీముల్లా, జహీర్, అన్వార్, రఫీక్ ఖాన్, ఒవైసి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

కాశినాయన : గ్రామాల్లోని ప్రతి కుటుంబానికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తోందని, ప్రతి ఒక్కరూ మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మళ్ళీ సీఎం చేయాలని బద్వేల్ ఎంఎల్ఎ డాక్టర్ సుధా, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి కోరారు. సోమవారం ప్రభుత్వ ప్రవేశపెట్టిన గడపగడప కార్యక్ర మం మండల కేంద్రం నరసాపురంలో ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అందుతున్న పథకాలపై ఆరా తీశారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పశువైద్య సంచార వాహనం ప్రారంభం

పోరుమామిళ్ల టౌన్ : వైఎస్ఆర్ పశువైద్య సంచార వాహనాన్ని ఎంఎల్‌సి డి.సి. గోవిందరెడ్డి, ఎంఎల్ఎ డాక్టర్ సుధా సోమవారం ప్రారంభించారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల, కలసపాడు, బి. కోడూరు, కాశినా యన మండలాల్లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. 108 తరహాలో మన ప్రాంతాల్లోని పశువుల ఆరోగ్యం కోసం అంబులెన్స్ సౌకర్యాన్ని ఏర్పరిచినట్లు వారు తెలియజేశారు.

క్రీడా సామగ్రి వితరణ



క్రీడా సామగ్రి అందుకున్న విద్యార్థినులు

కలసపాడు : వివేకానంద ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండ లంలోని పెండ్లిమర్రి కస్తూర్బా గాంధీ విద్యా లయంలో సోమవారం బాలికలకు క్రీడా సామగ్రి వితరణ చేశ్శారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంత ఉపాధ్యాయులు చెముడూరి వీరాస్వామి మాట్లాడుతూ క్రీడల్లో పి.టీ. ఉష, పి.వి. సింధు లాంటి మహిళలను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలన్నారు. సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం యువ అధికారి మణికంఠ సహకారంతో క్యారం బోర్డు, వాలీబాల్, త్రో బాల్, షటిల్ వంటి వివిధ క్రీడా సామగ్రిని అందజేశామని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి శిరిగిరి శివ, పాఠశాల ఇన్‌ఛార్జి ప్రీతి, ప్రభావతి, శైలజ, వీణ, కృష్ణవేణి, విజయవాణి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

చిన్న పరిశ్రమల ఏర్పాటుకు సహకారం : ఓఎస్‌డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

మాట్లాడుతున్న ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి

చిన్నతరహా పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని జీవన ప్రమాణాలను పెంపొందించుకునేందుకు సహకారం అందిస్తామని పాడా ఓఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చిన్న రంగాపురం గ్రామ సమీపంలో ఉన్న ఆహార సాంకేతిక కళాశాలలో ఫుడ్ ప్రాసెసింగ్‌పై సోమవారం రైతులకు, డిఆర్‌డిఎ మెప్మా మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమాన్ని ఆహార సాంకేతిక కళాశాల డీన్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా అనిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జీవన ప్రమాణాలను పెంపొందించుకునేలా కావలసిన వివిధ రకాల అలాగే కళాశాలలో వివిధ రకాల పదార్థాలు తయారు చేసుకునే విధంగా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా మార్కెట్ వసతులు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న పరిశ్రమలు ఏర్పాటు వల్ల మహిళలు అన్ని విధాల ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చన్నారు. కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

మహిళకు సరుకులు వితరణ

ప్రజాశక్తి - ఖాజీపేట

మండలంలోని పేరారెడ్డికొట్టాలులో నివాసం ఉంటున్న తంగెల్ల నీలమ్మ అనే మహిళకు శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో మూడు నెలలకు సరిపడు నిత్యావసర సరుకులను సోమవారం వితరణ చేశారు. రెండేళ్లుగా ఆమె మధుమేహ వ్యాధితో బాధ పడుతోంది. ఈ పరిస్థితుల్లో గతేడాది నీలమ్మకు ఒక కాలు తీసేశారు. కుటుంబ పోషణ కష్టమైంది. విషయం తెలుసుకున్న శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ బాధితురాలికి 3ప్యాకెట్ల (75 కిలోల) బియ్యం, మూడు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. శ్రీయపురెడ్డి దీప్తిరెడ్డి జన్మదిన సందర్భంగా నిత్యవసర సరుకులు అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నిగినే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ కార్యదర్శి జి.మధు, ఉప కార్యదర్శి ఎస్.శివానందరెడ్డి పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువులు అందజేస్తున్న వెంకటేశ్వర్లు

లోకేష్‌వి అసత్య ఆరోపణలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి ప్రభుత్వంపై నారా లోకేష్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. లోకేష్ అసత్యపు ప్రచారాన్ని ఖండిస్తూ స్థానిక ఆర్అండ్‌బి అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రలో ప్రభుత్వంపై అవగాహన లేక అసత్య ప్రచారాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సూర్యనారాయణరెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి పాల్గొన్నారు.

సభ్యత్వం ఉన్న రైతులు ఇకెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - చాపాడు

అల్లాడుపల్లె రైతు సేవా సహకార సంఘం సొసైటీ బ్యాంకులో సభ్యత్వంగల ప్రతి రైతూ తప్పనిసరిగా ఇకెవైసి చేయించుకోవాలని సొసైటీ సిఇఒ జాన్ తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సొసైటీ బ్యాంకులను ఆన్‌లైన్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారన్నారు. అందులో భాగంగా రైతులు ఇకెవైసి చేయించుకోవాలన్నారు. రైతులు దరఖాస్తు పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. రైతుకు సంబంధించిన ఆధార్, రేషన్‌కార్డు, డిసిసిబి అకౌంట్, పట్టాదారు పాస్ పుస్తకం, జిరాక్స్ పత్రాలను అందజేయాలన్నారు. రైతులు వెంటనే సొసైటీ బ్యాంకులో పత్రాలను అందజేయాలని ఆయన కోరారు.

విద్యా వ్యవస్థ సర్వనాశనం : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి ప్రభుత్వంలో విద్యా వ్యవస్థ సర్వనాశనమైందని టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎంఆర్ కాలనీలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సిఎం జగన వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యారంగ యాజమాన్యం, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో అందించిన పథకాలను పేరు మార్చి జగన్ కొనసాగిస్తున్నారని తెలిపారు. లోకేష్ పాదయాత్ర వల్ల వైసిపి పాలనకు చరమగీతం పాడనున్నట్లు తెలిపారు. లోకేష్ పాదయాత్రలో ప్రజల స్పందన చూసి వైసిపి నేతల్లో గుబులు మొదలైందన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి సానా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ సీతారామరెడ్డి, సిద్దయ్య, సుబ్బరాజు, బాషా తదితరులు పాల్గొన్నారు

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

వైసిపి పాలనలో అన్ని వర్గాల ప్రజలకు కష్టాలు తప్పడం లేదని టిడిపి ఇన్‌ఛార్జి జివి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని సుబ్బిరెడ్డి కొట్టాలులో సోమవారం రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఇంటింటికీ తిరిగి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాసుల యాదవ్, రబ్బాచరణ్, పల్లా రాజు, పల్లా అంజిబాబు, పల్లా సాయిరాం, అంజి, నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తున్న ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

నమూనా పరీక్షలు ఎంతో ఉపయోగకరం

ప్రజాశక్తి - బ్రహ్మంగారిమఠం

నమూనా పరీక్షలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని ఎన్ఎంఎంఎస్ పరీక్ష తెలుగు ఉపాధ్యాయుడు లెక్కల కొండారెడ్డి పేర్కొన్నారు. స్థానిక బాలికల హైస్కూల్‌లో సోమవారం ఎన్ఎంఎంఎస్ పరీక్ష కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. మైదుకూరు, మల్లెపల్లె, బాలికల హై స్కూల్లో ఎనిమిదో తరగతి విద్యారినులు 48 మంది హాజరయ్యారు. ఫిబ్రవరి 5న జరిగే ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీరాణి తెలిపారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో సోమవారం వికసిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణను స్థానిక 36వ వార్డు సూపర్ బజార్ రోడ్డులో మల్లెల ఝాన్సీరాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుట్టు శిక్షణ మహిళలు సద్వినియోగం చేసికోవాలని తద్వారా కుటుంబాలకు అండగా ఉండేలా చేసుకోవాలన్నారు. మహిళలు ఖాళీ సమయాల్లో పిల్లల భవిషత్, కుటుంబ అభివృద్ధికి, ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి శిక్షణ ఎంతోగానో దోహదపడుతుందన్నారు. 45 రోజులపాటు ఈ శిక్షణనిస్తారని నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె.మణికంఠ అన్నారు. ప్రతి మహిళా తన కాళ్ల మీద నిలవాలన్నారు. 36వ వార్డు పరిసర ప్రాంతాల మహిళలు కుట్టుశిక్షణను చక్కగా వినియోగించుకోవాలని వికసిత ఫౌండేషన్ అధ్యక్షులు శూలం లక్ష్మీదేవి కోరారు. కార్యమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పామిడి వీరయ్య యాదవ్, కుట్టు శిక్షణ కేంద్రం టీచర్ దేవిక, భారతి, శూలం బాలరాజు, శూలం శివప్రసాద్, నెహ్రు యువ కేంద్ర వాలంటీర్లు విజయ్‌కుమార్, అరుణ్‌బాబు, యువత పాల్గొన్నారు..

శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మల్లెల ఝాన్సీరాణి

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ముద్దనూరు : రికార్డులను పరిశీలిస్తున్న ఎడిఎ, ఎఒ

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎరువులు, పురుగు మందులను అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ఆయన, ఎఒ వెంకటకృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడుతూ దుకాణదారులు రైతులకు యూరియాను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే అమ్మాలన్నారు. ఎఒ మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన ఎరువులు, మందులకు సంబంధించి నగదు బిల్లులు ఇవ్వాలన్నారు. రైతులకు యూరియా కొరత సృష్టిస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలో 35.95 మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందన్నారు. **చాపాడు** : రబీ సీజన్‌లో వరి, ఇతర ఆరుతడి పంటలు సాగుచేసిన రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని మం డల వ్యవసాయ అధికారి మ్యాగీ తెలిపారు. సోమవారం మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ రబీ సీజన్‌లో రైతులు పంటలసాగు చేపడుతున్నారన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రయివేట్ దుకాణాలతోపాటు రైతు భరోసా కేంద్రాల్లో కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉన్న నిల్వలను పరిశీలించారు. ధరలు, రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో విఎఎ గోపిరామ్, దుకాణాల యజమానులు పాల్గొన్నారు. **ఖాజీపేట** : రైతుల అవసరాలకు సరిపడా యూరియా అందుబాటులో ఉం దని మండల వ్యవసాయ అధికారి నాగార్జున సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన గ్రోమోర్, ప్రయివేటు డీలర్ల వద్ద 110 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో (నాగసానిపల్లి, కొత్తపేట,చెన్నముక్కపల్లి) 60 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. యూరియాకు ఎలాంటి కొరత లేదన్నారు. **వేంపల్లె** : ఎరువులను అధిక ధరలకు అమ్మితే దుకాణ లైసెన్స్ రద్దు చేస్తామని ఎం రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక ఎరువుల దుకాణాలను సోమవారం ఆయన తనిఖీ చేశారు. సంబంధిత రికార్డులను పరిశీలించారు. మండలంలోని రైతు భరోసా కేంద్రంలో, ప్రయివేటు ఫర్టిలైజేషన్ దుకాణాల్లో దాదాపు 175 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు.

13 వరకు కుష్టు వ్యాధి అవగాహన సదస్సులు

ప్రజాశక్తి - ఖాజీపేట

మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఈనెల 30నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఎస్.ముబీన్ తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం డాక్టర్లు ఎస్.ముబీన్, అయేషా సుల్తాన్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహిస్తారని పేర్కొన్నారు. డిపిఎంఒ వీరభద్రయ్య మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన సదస్సులు పెట్టి ఆ వ్యాధి లక్షణాలను ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సూపర్‌వైజర్స్, ఫార్మసిస్ట్ కేశవయ్య, ఎల్‌డి కంప్యూటర్ ఉదయ్‌కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ దుర్గాప్రసాద్, స్టాఫ్‌నర్స్ లక్ష్మీకాంతమ్మ, వైద్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. **చాపాడు** : జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండల కేంద్రమైన చాపాడులో పిహెచ్‌సి నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సరస్వతి మాట్లాడుతూ కుష్టు వ్యాధిని అవగాహన ద్వారా నివారించుకోవచ్చన్నారు. నొప్పిలేని మచ్చలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలన్నారు. నాలుగు రోడ్ల కూడలిలో ప్రతిజ్ఞ ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచు మహబూబ్ బీ, కస్తూర్బా పాఠశాల విద్యార్థులు, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు. **పులివెందుల రూరల్** : స్థానిక చిన్న రంగాపురం సచివాలయం పరిధిలో జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంపై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని ప్రజలకు ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు కుష్టు వ్యాధి గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రతిజ్ఞ చేయించారు. ముందుగా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చిన్న రంగాపురం, బ్రాహ్మణపల్లె కౌన్సిలర్లు బండి శివలక్ష్మి, మూలి మహేశ్వరరెడ్డి, హెల్త్ సెక్రటరీ శైలజ, ఉపాధ్యాయురాలు అరుణకుమారి పాల్గొన్నారు. **జమ్మలమడుగు** : కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య కోరారు. పట్టణంలోని 9,10,15,16వ వార్డు సచివాలయ పరిధిలో కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వార్డు అడ్మిన్ సాయిచరణ్, ఆరోగ్య కార్యదర్శి లక్ష్మీకాంతమ్మ, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు. **కొండాపురం** : గాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణంలో శ్రీ స్వామి వివేకానంద హైస్కూల్‌లో సోమవారం ఆయన చిప్రటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ డాక్టర్ వై.సాంబశివారెడ్డి, వివేకానంద హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు లింగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ ఇఒ బాల నరసింహులు, ఆరోగ్య కార్యకర్త నాగరాణి, ఆశా కార్యకర్త రాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పులివెందులలో ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు

గాంధేయ మార్గం అనుసరణీయం

మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న తులసిరెడ్డి

ప్రజాశక్తి - వేంపల్లె

గాంధేయ వాదమే కాంగ్రెస్ విధానమని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి తులసిరెడ్డి పూలమాల వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్రమణ్యం, ధృవకుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, సత్తార్, బద్రీ, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **ముద్దనూరు** : స్థానిక వైసిపి కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచు రమేష్, శేఖర్, అంకాల్ రెడ్డి, సూర్యమునిరెడ్డి, శ్రీనివాసులు, ప్రసాద్, దస్తగిరి, వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు. **వేంపల్లె** : స్వేచ్ఛా, స్వాతంత్ర్యం అందించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి, ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కో–ఆర్డినేటర్ రహంతుల్లా వేర్వేరుగా తెలిపారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక టిడిపి, ఆమ్ అద్మీ పార్టీ కార్యాలయాల్లో వారు వేర్వేరుగా గాంధీ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో టిడిపి మండల మైనార్టీ అధ్యక్షుడు తెలంగాణ వలి, మండల ఎస్‌సి సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు ఆర్‌వి రమేష్, మండల కమిటీ సభ్యులు షేక్ మహమ్మద్, పూల అల్లాబక్ష్, డక్కా రమేష్, ఈశ్వరయ్య, షేక్ బాబావల్లి, షేక్ ఇలియాస్, బాషా, నాగ శేఖర్, యుగంధర్, కొండారెడ్డి, ఆమ్‌అద్మీ పార్టీ నాయకులు మౌలాలి, పీరుబాషా, గౌస్ పాల్గొన్నారు. **పులివెందుల టౌన్** : జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన మనందరి బాధ్యత అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమ్‌రెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా మార్కెట్ యార్డ్‌లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ లావణ్య, మార్కెట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు. సివిల్ సప్లయ్ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపి నాయకులు కోర్టు దగ్గర ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. **జమ్మలమడుగు రూరల్** : మహాత్మా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రానికి ప్రత్యేకహోదా కడపకు ఉక్కు పరిశ్రమ కోసం పోరాడుదామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి వినయ్‌కుమార్ తెలిపారు. గాంధీజీ వర్ధంతి సందర్భంగా స్థానిక పాత బస్టాండ్‌లోని గాంధీ విగ్రహానికి సోమవారం పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నరేంద్ర, ఇమామ్, హాజీ పాల్గొన్నారు. పాత బస్టాండ్‌లో గాంధీ విగ్రహానికి టిడిపి ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, రమణారెడ్డి, కిరణ్ రాయల్, జింకల బాషా, రఫీ, నెల్సన్, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

ప్రజలకెప్పుడూ అండగా ఉంటా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తాను అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజలకెప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. వైసిపి నాయకులతో కలిసి సోమవారం ఆయన రూరల్ పరిధిలోని అమృతానగర్‌లో పర్యటించారు. జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి నుండి తనపట్ల ప్రజలు ఎనలేని అభిమానాన్ని చూపుతూ వస్తున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనతి కాలంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పేద ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నామన్నారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝాన్సీరాణి, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, ఎంపిపి శేఖర్ యాదవ్, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

జగన్ వీరుడు కాదు.. లొంగుబాటు దారుడు

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వీరుడు కాదని లొంగుబాటు దారుడని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ పేర్కొన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ మహానాయకుడైతే ప్రధాని మెడలు వచ్చి ఎపికి ప్రత్యేకహోదాను ఎందుకు సాధించలేదని వైసిపి నాయకులను ప్రశ్నించారు. మళ్లీ జగన్ అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌ను అమ్మే పరిస్థితి వస్తుందని విమర్శించారు. దేశ, రాష్ట్ర భవిష్యత్ బాగుపడాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమని తెలిపారు. అనంతరం వైసిపి, బిజెపి పాలనలో దగా వంచన, మోసం, జోడో యాత్ర ముగింపు సందర్భంగా రాహుల్ గాంధీ రాసిన లేఖ కరపత్రాన్ని, హాథ్‌సే హాథ్ జోడో అభియాన్ గోడపత్రాన్ని జంగా గౌతమ్, తులసిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనువాసరావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమత్, పులివెందుల నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు సాయి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ధృవకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, శివ, ఉత్తన్న, బీగాల రామకృష్ణ, రవి, వెంకటేష్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జంగా గౌతమ్

పర్యావరణ పరిరక్షణ కోరుతూ సైకిల్ యాత్ర

ప్రజాశక్తి - ఖాజీపేట

పర్యావరణ పరిరక్షణ కోరుతూ పూణేకు చెందిన పలువురు యువకులు తిరుమలకు సైకిల్ యాత్ర చేపట్టారు. ఈనెల 26న బయల్దేరిన వీరు 31వ తేదీ తిరుమలకు చేరుకోనున్నారు. సైకిల్ యాత్ర సోమవారం ఖాజీపేటకు చేరుకుంది. నాలుగు రాష్ట్రాల మీదుగా 1000 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేపట్టినట్లు రిషికేష్ పాటిల్, వైభవ్ గాంధాని, యువరాజ్ దాల్వి తెలిపారు. (గో గ్రీన్ సేవ్ ది ఎన్విరాన్మెంట్) పర్యావరణ పరిరక్షణ కోరుతూ సైకిల్ యాత్ర చేపట్టినట్లు వివరించారు. ప్రతి ఏటా సైకిల్ యాత్ర కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. వీరికి స్థానిక టిడిపి నాయకుడు సిద్ధారం ఖదీరుల్లా ఆహ్వానం పలికి తన హోటల్లో ఆతిథ్యం కల్పించారు.

సైకిల్ యాత్రలో పూణె యువకులు

గర్భిణికి రక్తదానం

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఆపదలో ఉన్న గర్భిణికి ఒ పాజిటివ్ రక్తం అవసరం కాగా ఏర్పాటు చేశామని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ లక్ష్మణ్‌రావు తెలిపారు. స్థానిక శ్యామల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నాగలక్ష్మి అనే మహిళకు ఆపరేషన్ నిమిత్తం రక్తం అవసరమైందన్నారు. వారు తమను సంప్రదించగా, మండలంలోని మోరుగుడి గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తి చేత రక్తదానం చేయించామన్నారు. రక్తదాతకు మహిల తరఫు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మోరే లక్ష్మణ్‌రావు, గురురాజ శేఖర్ పాల్గొన్నారు.

రక్తం ఇస్తున్న నరేష్

భూమి కేటాయించాలని వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఖబరస్తాన్ కోసం భూమి కేటాయించాలని స్థానిక రాణివనంలోని ముస్లింలు సోమవారం కౌన్సిలర్ అలీ ఆధ్వర్యంలో తహశీల్దార్ నాగేశ్వరరావుకు వినతి పత్రమిచ్చారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అలీ మాట్లాడుతూ కొంతకాలంగా మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖబరస్థాన్ పోవుటకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. తమ సమస్యను గుర్తించి రెండెకరాల భూమిని కేటాయించాలని కోరారు. ఇప్పటికే పలుమార్లు అర్జీ రూపంలో కోరామన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న మైనారిటీ నాయకులు

BEFORE THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA
S.O.P.NO. 1/2023

Peram Raja Sekhar Reddy, S/o P.Subba Reddy, aged 47 years, Hindu, Kapu, Cultivation, R/at D.No.2/143, Alavalapadu (village & Post), Vempalli (Mandalam), Y.S.R.Kadapa (District).
...Petitioner

Vs

NIL. **...Respondent**

GENERAL NOTICE

పైన తెలిపిన కేసులో పిటిషనర్ క్రింద తెలిపిన షెడ్యూల్‌లో Succession Certificate కోసం కేసు వేసి వున్నారు. సదరు S.O.P.No. 1/2023 వాయిదాను 02.02.2023 తేదీన వేసియున్నారు. సదరు కేసులో ఎవరికైనా ఎలాంటి అభ్యంతరాలు ఉన్నయెడల 02.02.2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు పైన తెలిపిన రాజశ్రీ కోర్టు వారి ఎదుట హాజరై తెలుపుకోవలెను.

SCHEDULE

Death of the deceased PERAM SUBHASHINI @ TUPAKULA SUBHASHINI, W/o Late T.Ramana Reddy, R/o Alavalapadu (Village), Vempalli (M), Kadapa (Dist).
(1) S.B.I.A/c No.11146213127, Pulivendula for Rs.24,430/-
(2) I.D.B.I.Bank, Kadapa, SB/AC No. 207104000002639 for Rs.5,000/-.
(3) GEOJIT Bank, Kadapa For Rs.32,511/- For F.D.
(4) AGRI Gold Scheme, Customer I.D.No. SID/14234709 for Rs.21,600/-.

//By The Order Of Court//
B.VIJAYA KUMAR, B.A.,B.L.,
Advocate,
KADAPA. Cell: 8639056975.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE- KADAPA
IP. No. 04 /2023

1. Nakka Venkata Narasimhulu, S/o late N.Lakshmi Narasaiah, aged about 48 years, caste by Balija, working as gold smith, residence of door no 2-1-331, Bayamma thota, Pulivendula town &mandal, Y.S. R. Kadapa dist.
...Petitioner / Debtor

Vs

RESPONDENTS : name, description, and palce of abode

1. A.Gangayya, S/o Tippayya, aged about 52 years, residence of HP petrol bunk, Sreenivasa hall main road, Chillara Angadi, Pulivendula town & mandal, Y.S.R. Kadapa dist.
2. Pabbathi Surendranath s/o pabbathi Venkata Subbayya, aged about 40 years, residence of Pabbathi jewellers,bangaru vyapuram, Ammavari sala veedhi, Pulivendula town & mandal, Pulivendula town & mandal, Y.S. R. Kadapa dist.
3. Barkam Venkata subbamma w/o late Racha Rayudu, aged about 60 years, Teacher, oppiste Swimming pool, Nagarigutta, Pulivendula town & mandal, Y.S.R. Kadapa dist.
4. Ramagouni Murali Goud s/o Ramagouni Ramanna Goud, aged about 58, Ammavarisala veedhi,near Ramudi temple, Pulivendula town & mandal, Y.S. R. Kadapa dist.
5. Singamsetty Anil w/o Bhaskar Reddy aged about 54 years, security guard, SBI colony, near Narayana collage road, Pulivendula town & mandal, Y.S.R. Kadapa dist.
6. P.Lakshmi Devi w/o Ramesh, aged about 52 years, residence of SBI colony, on Narayana college road, Pulivendula town & mandal, y.s.r. kadapa dist.
7. Nakka Maruthi Narasimhulu, s/o late N.lakshmi Narasiah, aged about 46 years,, residence of bag shop, Jabilli Clinic, (children hospital) opposite road, upstairs, Pulivendula town & mandal,Y.S.R. Kadapa dist.
8. B.Ramesh s/o B.Radha Krishna murthy, aged about 47 years, residence of Bullaveerappa street, Pulivendula town & mandal, Y.S.R. Kadapa dist.
9. Vennapusa Gangadhar Reddy, s/o V.Chenna Reddy, aged about 44 years, residence of Sarayipalli, Thondur mandal, Y.S. R. Kadapa dist.
10. Kadiyala Sree lakshmi w/o Giridhar, aged about 38 years, residence of door no 3-3-125, ammavarisala street, opp umamaheswara swamy temple, Pulivendula town & mandal, Y.S.R. Kadapa dist.
11. Pabbathi venkata subbaiah s/o Sambaiah settee, aged about 75 years, residence of Pabbathi jewellers, bangaru vyapuram, Ammavarisala veedhi, Pulivendula town & mandal, Pulivendula town & mandal, Y.S. R. Kadapa dist.

...Respondents/Creditors

నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా Petitioner/Debtor ప్రతివాదులపై I.P.No.4/2023 దాఖలు చేసిన వాజ్యము 16.03.2023 తేదీన ప్రతివాదులు హాజరు అగుటకు గాను వాయిదా వున్నది. కావున ప్రతివాదులు/Creditors 16.03.2023వ తేదీన ఉదయము 10–30గం॥లకు కుద్దున గాని వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరు అయి ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల పరోక్షముగా తీర్మానించబడును.

//By Order of the Hon'ble Court//
N.LAKSHMI NARASIMHULU
Advocate, PULIVENDULA.

NIRMALA COLLEGE OF PHARMACY
(Approved by AICTE & PCI, New Delhi. Affiliated to APSBTET, Vijayawada)
Chennai-Hyderabad bypass Road, Kadapa - 516 002 A.P.
nirmalacollegeofpharmacy@gmail.com, www.nicpkdp.
Estd: 2004
D.PHARM- CODE NICP

D.PHARMACY SPOT ADMISSIONS - 2022-2023

Eligible and interested candidates who have applied to SBTET and **Not taken admission in any college** and who have passed in **Intermediate (MPC / Bi.PC) / Pass in Open School education of Central Govt. /State Govt.** are informed to attend spot admissions scheduled at **11.00 am** on **02-02-2023** at the Institute premises with all Original certificates and fees.
For details Contact @ **PRINCIPAL : +91 9912342136, +91 9182888891, 08562 – 243715**